ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY

జగిత్యాల

జిల్లా వార్తలు

5★★


ఆదివారం 9 మార్చి 2025



రంజాన్ వేళలు

ఇఫ్తార్ 6:27 ఆదివారం

సహర్ 5:09 సోమవారం



మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న విప్ అడ్లూరి

జగిత్యాల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మహిళల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా తయారు చేసేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని దరూర్ క్యాంపులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో కలిసి రూ. 5 కోట్ల నిధులతో ఇందిరా మహిళా శక్తి జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసి, శిలాఫలకం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

అతివల ఆర్థిక స్వావలంబనకు చర్యలు

-ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

మహిళల ఆర్థిక స్వావలంబనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ అన్నారు. కొన్ని దశాబ్ధాల క్రితమే ఇందిరమ్మ ఇళ్ల పేరుతో గ్రామ గ్రామాన నిరుపేదలకు ఇళ్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్‌కు దక్కిందన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్‌ప్లాంట్లు, ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోలు బంకులు నిర్వహించాలన్న యోచనతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఎస్పీ అశోక్ కుమార్, ఆర్‌డీవో మధుసూదన్, డీఆర్‌డీవో రఘువరన్, మెప్మా ఏవో దుర్గపు శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఆర్‌టీఏ మెంబర్ కంటాల శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను బకాయిదారులపై చర్యలు తీసుకోవాలి

-కలెక్టర్ సత్య ప్రసాద్



ఆస్తి పన్ను వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఆస్తి పన్ను బకాయిదారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ఆస్తి పన్ను వసూళ్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల మున్సిపల్ పరిధిలో రూ.782.54 లక్షల బకాయిలుండగా ఇప్పటివరకు రూ.699.80 లక్షల బకాయిలు వసూలయ్యాయని అన్నారు. మిగిలిన బకాయిలను సకాలంలో వసూళ్లు చేయాలని ఆదేశించారు. వంద శాతం పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బకాయిలు చెల్లించని వ్యక్తుల ఆస్తులను మున్సిపల్ చట్టం - 2019 ప్రకారం సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, రెవెన్యూ ఆఫీసర్ కనకయ్య, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ గోపాల్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.


'ఉద్యమకారుల మిలియన్ మార్చ్‌కు తరలిరండి'

జగిత్యాల అర్బన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఆదివారం ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించనున్న ఉద్యమకారుల మిలియన్ మార్చ్‌కు తరలి రావాలని జిల్లా జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ జవ్వాజి శంకర్ పిలుపు నిచ్చారు. శనివారం జగిత్యాల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, ఇచ్చిన హామీలను నెరవే ర్చడం కోసం చేస్తున్న పోరాటంలో ఉద్యమకారులంతా భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారుల ఫోరం నాయకులు రాగుల రాజు, కొండ్ర పేమ్ కమార్, భారతపు లింగారెడ్డి, కాయితి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కథలాపూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తక్కళ్ళ ఎల్లిలో శనివారం అండాళ్ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితులు రాజశేఖరాచార్య, తత్వాది కృష్ణశర్మ, స్థానిక అర్చకుడు చిలకమర్రి సత్యనారాయణశర్మ నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుణ్యాహవచనం, అంకురార్పణం, ధ్వజారోహణం, స్వామి వారి కళ్యాణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 13న స్వామివారి జాతర, అన్నదానం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

ముందస్తు జాగ్రత్తలు మేలు



- జిల్లాలో ఎన్‌సీడీ సర్వేలో 470 కేన్సర్ కేసులు
- బాధితుల్లో అత్యధికంగా మహిళలే
- పాలియేటివ్ సెంటర్‌లో చికిత్స

జగిత్యాల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇటీవల కేన్సర్ కేసులు పెరుగుతుండడంతో ముందస్తు జాగ్రత్తలతో వ్యాధిబారిన పడకుండా ఉండవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. జిల్లాలో కేన్సర్ బాధితుల్లో మహిళలే ఎక్కువగా ఉంటున్నారని వైద్యులు చెబుతున్నారు. దీంతో కేంద్రం ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ)లో చేరింది. ఈ మేరకు 30 ఏళ్లకు పైబడిన వారిలో నోటి, రొమ్ము, సర్వైకల్ కేన్సర్ బాధితుల గుర్తింపునకు ఆశా కర్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి అను మానితులకు పరీక్షలు చేస్తున్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా కేన్సర్ బాధితులను గుర్తిస్తున్నారు.

ఆ తర్వాత జిల్లా కేంద్రానికి తీసు కెళ్లి పూర్తి స్థాయిలో పరీక్షల అనంతరం కేన్సర్ నిర్ధారణ అయితే చికిత్స ప్రారంభిస్తున్నారు. ఒకవేళ వ్యాధి తీవ్ర స్థాయిలో ఉంటే హైదరాబాద్‌లోని ఎన్ఎంజే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ, రీజనల్ కేన్సర్ సెంటర్‌కు పంపించి వైద్య సేవ లు అందిస్తున్నారు. ఈనెల విడు దల చేసిన ఎన్‌సీడీ సర్వేలో జిల్లాలో 470 కేన్సర్ కేసులు నమోదైనట్లు వెల్లడైంది.

ఇంటింటికీ ఆలన మొబైల్ టీం

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పాలియేటివ్ (ఆలన) సెంటర్‌లో కేన్సర్ బాధితులకు వైద్య సేవలందిస్తున్నారు. వీరిలో కొందరు మంచానికే పరిమితమవుతున్నారు. ఇలాంటి వారికి ఇక్కడ ఉపశమనం కలిగించేలా సేవలందిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆలన సెంటర్‌లో ఆరు పడక ల సామర్థ్యం ఉండగా.. ఇన్ పేషంట్, ఔట్ పేషంట్ సేవలే కాకుండా తీవ్రత ఆధారంగా బాధితుల ఇళ్లకు వెళ్లి కూడా చికిత్స చేస్తున్నారు.

సెంటర్ సిబ్బంది ఆలన వాహనంలో వెళ్లి మందులు ఇస్తున్నారు. పరిస్థితి మరింత విషమిస్తే సెంటర్‌కు తీసుకొస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం మొదలైన ఈ సెంటర్ ద్వారా జిల్లాతో పాటు చుట్టు పక్కల జిల్లాల వారు సుమారు రెండు వేల మందికి ఇన్ పేషంట్, ఆరు వేల మందికి ఔట్ పేషంట్ సేవలందించారు. ఇప్పటి వరకు సుమారు 18 వేల మందికి పైగా పరీక్షలు చేశారు.



ప్రభుత్వ ఆసుపత్రిలోని పాలియేటివ్ కేర్ విభాగం

ఎందుకీ పరిస్థితి..

కేన్సర్ బాధితుల సంఖ్య పెరగడానికి జీవన శైలిలో మార్పు, మారిన ఆహార అలవాట్లు, వ్యాయామం లేకపోవడం, కాలుష్యం వంటివి కారణమని వైద్యులు చెబుతున్నారు. పలువురు మహిళలు కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఉద్యోగాలు సైతం చేస్తున్నారు. దీంతో ఇంటా బయట ఒత్తిడితో తమ ఆరోగ్యంపై పెద్దగా శ్రద్ధ చూపడం లేదని నిపుణులు అంటున్నారు. ఈ క్రమంలోనే బాధితుల్లో అత్యధికంగా మహిళలు ఉన్నారని వైద్య ఆరోగ్య శాఖ వర్గాలు అంటున్నాయి. కేన్సర్ సోకిన విషయం గుర్తించక పోగా, ముదిరాక తర్వాత చేయించినా ఫలితం ఉండడం లేదని అంటున్నారు.

జిల్లాలో కేన్సర్ బాధితుల వివరాలు..

ఓరల్ కేన్సర్...	87 మంది
బ్రెస్ట్ కేన్సర్...	138 మంది
సర్వైకల్ కేన్సర్....	64 మంది
ఇతర కేన్సర్లు...	181 మంది
మొత్తం...	470 మంది

నేరేళ్ల పీహెచ్‌సీ పరిధిలో అధిక కేసులు

జిల్లాలో కేన్సర్ బాధితుల్లో అత్యధికంగా నేరేళ్ల పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో ఉన్నారు. నేరేళ్ల పీహెచ్‌సీ పరిధిలో 67 మంది కేన్సర్ బాధితులుండగా ఒడ్డేలింగాపూర్ పీహెచ్‌సీ పరిధిలో 51 మంది ఉన్నారు. అత్యల్పంగా కోరుట్ల శివారులోని అల్లమయ్య గుట్ట అర్బన్ పీహెచ్‌సీ పరిధిలో ఒక్కరు, జగిత్యాల ఖిల్లాగడ్డ అర్బన్ పీహెచ్‌సీ పరిధిలో ఇద్దరు, రాంపెల్ యూపీహెచ్‌సీ పరిధిలో ఇద్దరు కేన్సర్ బాధితులు ఉన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం

డాక్టర్ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్‌వో, జగిత్యాల



పాలియేటివ్ సెంటర్‌లోనే కాకుండా బాధితుల ఇళ్లకు కూడా వెళ్లి వైద్య సేవలందిస్తున్నాం. అలాగే వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నాం. కేన్సర్‌ను తొలి దశలోనే గుర్తించి చికిత్స ప్రారంభిస్తే ఫలితం ఉంటుంది. ఎవరికి అనుమానం ఉన్నా పరీక్షలు చేయించుకోవాలి.

ముందుగా గుర్తిస్తే బయటపడొచ్చు

డాక్టర్ అర్చన, ప్రోగ్రాం అధికారిణి, జగిత్యాల

కేన్సర్‌ను ముందుగా గుర్తిస్తే ముప్పు నుంచి బయట పడొచ్చు. ప్రారంభ దశలో ఉన్న వారికి జిల్లాలో, ప్రభావం ఎక్కువగా ఉన్న వారిని ఇతర ప్రాంతాలకు తరలించి చికిత్స అందిస్తున్నాం. జిల్లాలో పురుషులతో పోలిస్తే కేన్సర్ బాధితుల్లో స్త్రీలు ఎక్కువగా ఉంటున్నారు. బ్రెస్ట్, ఓరల్, సర్వైకల్ కేన్సర్ కేసులు ఉంటున్నాయి.

సైన్స్ సెమినార్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులకు డీఈవో అభినందన

జగిత్యాల అర్బన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణ సంస్థ "మన చుట్టూ ఉన్న ప్రపంచంలో సైన్స్" అనే అంశంపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి సెమినార్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులను జిల్లా విద్యాధికారి రాము అభినందించారు. రాష్ట్ర స్థాయి సెమినార్‌కు 165 పరిశోధనా పత్రాలు రాగా అందులో 31 పరిశోధనా పత్రాలు ఎంపికయ్యాయని డీఈవో తెలిపారు. అందులో ముగ్గురు జగిత్యాల జిల్లా ఉపాధ్యాయులు ఎంపికైనట్లు డీఈవో తెలిపారు. బీర్‌పూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జూపాక సుదర్శన్, రాయికల్ మండలం కుమ్మరిపెల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్, గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ పాఠశాల ఉపాధ్యాయుడు మహ్మద్ ముఖీయుద్దీన్‌లు ఎస్ఈఆర్‌టీ హైదరాబాద్ వారు రూపొందించిన పరిశోధనా పత్రాలు ప్రదర్శించారు.ఈ సందర్భంగా డీఈవో వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బోయినిపెల్లి ఆనంద రావు, కార్యదర్శి అమర్‌నాథ్‌రెడ్డి, ఎంఈవో దామోదర్‌రెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సెస్సీ స్పాట్ వాల్యూయేషన్ భత్యం చెల్లించాలి

డీఈవోకు టీఆర్‌టీఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

జగిత్యాల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండు సంవత్సరాలుగా ఎస్సెస్సీ పరీక్షల జవాబు పత్రాలు స్పాట్ వాల్యూయేషన్ చేసిన ఉపాధ్యాయులకు భత్యం వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ డీఈవో రాముకు టీఆర్‌టీఎఫ్ ఉపాధ్యాయులు వినతిపత్రం సమర్పించారు. శనివారం పట్టణంలో డీఈవో రామును కలిసి సమస్యను విన్నవించారు. జిల్లాలో స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నదని, గత రెండు సంవత్స రాలుగా స్పాట్ వాల్యూయేషన్ చేస్తున్న ఉపాధ్యాయులకు ఇప్పటికీ ఎటువంటి భత్యం కానీ, టీఏ, డీఏలు గాని అందలేదని తెలిపారు. ఇప్పటికైనా సమస్యను పరి ష్కరించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి అవసర మైన కృషి చేస్తానని డీఈఓ రాము హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుంగూరి సురేశ్, గుర్రం శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గుర్రం రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు మహిపాల్, నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

'కామర్స్‌తో ఉజ్వల భవిష్యత్తు'

జగిత్యాల అర్బన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): కామర్స్‌తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని జగిత్యాల కామర్స్ ఫోరం వ్యవస్థాపకుడు శ్రీపాద నరేష్, ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ అరిగెల అశోక్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం వాణిజ్య శాస్త్ర అధ్యాప కులతో కలిసి వారు జగిత్యాల కామర్స్ ఫోరంను ప్రారంభించారు. కామర్స్‌తో విద్యార్థులకు అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. కామర్స్ అనేది సేవా రంగం కిందికి వస్తుందని అన్నారు. సైన్స్ విద్యార్థులకు సైతం కామర్స్ చదవడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఇంటర్మీడియట్ స్థాయి నుంచే కామర్స్‌ను చదవడం ద్వారా కామర్స్‌లో మెళకువలను సులభంగా నేర్చుకోవచ్చునని అన్నారు. కామర్స్‌ను హైస్కూల్ స్థాయి నుంచి ఒక సబ్జెక్టుగా పెట్టేందుకు త్వరలోనే తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళిని కలిసి వినతి పత్రం సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, రెసిడెన్షియల్ కళాశాల అధ్యాపకులు, కేజీబీవీ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కొడిమ్యాల, మార్చి8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పూడూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మా ణానికి మండల కేంద్రానికి చెందిన కొడిమ్యాల సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు లక్ష్మారెడ్డి శనివారం 18 వేల రూపాయల విలువైన ఇటుక ట్రిప్‌ను ఆలయ నిర్మాణ కమిటీ వారికి విరాళంగా అందించారు. దాతకు ఆలయ నిర్మాణ కమిటీ వారు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

బాధితులకు ఆర్థిక సహాయం

మల్యాల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): కొండగట్టుకు చెందిన బొమ్మకంటి రాజు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ.5వేల ఆర్థికసహాయం చేశారు. ఈ మేరకు శనివారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ తదితరులు బాధిత కటుంబసభ్యులకు అందించారు. వారి వెంట నాగులపేట సంజీవ్, గుర్రం సాయి, బండల్ల నరేశ్, నవీన్, రాంప్రసాద్ ఉన్నారు.

●కొడిమ్యాల, మార్చి8 (ఆంధ్రజ్యోతి): కొడిమ్యాలకి చెందిన చొక్కాల సాయి కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా బాధితు కుటుంబ సభ్యులకు శనివారం మండల బీజేపీ నాయకుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాడు. ఆయన వెంట గ్రామ ప్రముఖులు బైరి వెంకటి, కార్తిక్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

'చలో మెట్‌పల్లి'ని విజయవంతం చేయాలి

కోరుట్ల రూరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : పసుపు మద్దతు ధర కోసం ఈ నెల 11న తలపెట్టిన చలో మెట్‌పల్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా రైతు ఐక్య వేదిక సభ్యులు కోరారు. శనివారం మండలంలోని అయిలాపూర్‌లో పసుపు రైతులతో సమావేశం ఏర్పాట చేసి మాట్లాడారు. పసుపు బోర్డు ఏర్పాటు చేసినా రైతుకు మద్దతు ధర రావడం లేదని ఆరోపించారు. క్వింటాలకు రూ. 15,000 మద్దతు ధర లక్ష్యంతో మెట్‌పల్లి పట్టణంలో మహాధర్నా నిర్వహిస్తున్నామనితెలిపారు. కార్యక్రమంలో రైతు వేదిక సభ్యులు పన్నాల తిరుపతి రెడ్డి, నల్ల రమేష్‌రెడ్డి, కొట్టాల మోహన్ రెడ్డి, కర్నె రాజేందర్‌రెడ్డి, ఏనుగు సంతోష్‌రెడ్డి, పిడుగు సందయ్య, ఇప్ప రాజేందర్‌రెడ్డి, గడ్డం శేఖర్‌రెడ్డి, జౌడి లక్ష్మారెడ్డి, మిట్టపల్లి ప్రతాప్‌రెడ్డి, బద్దం నారాయణ, సురకంటి జీవన్, వెల్మ సంజీవరెడ్డి, కుంట చిన్నారెడ్డి, వెల్ల సాయిరెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిని శిక్షిస్తాం

● ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

సారంగాపూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిని ప్రభుత్వ పరంగా కఠినంగా శిక్షిస్తామని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శనివారం సారంగాపూర్ మండలంలోని నాగునూర్ గ్రామంలో అంబేద్కర్‌ను అవమానించిన ఘటనపై సందర్శించారు. ఈసందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు సమాజంలో బాధాకరమన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వల్లనే నేడు భారత దేశం అభివృద్ధిలో ముందుకెళ్తున్న తరుణంలో ఇలాంటి దుశ్చర్యలు జరగడం చూస్తుంటే సమాజం ఎటు వైపు వెళ్తుందో ఆలోచించాల్సిన విషయమన్నారు. అందేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ద్వారానే తాము చట్ట సభల్లో ఉన్నామని గుర్తు చేశారు. అంబేద్కర్ అందరి వాడని అన్నారు. సంఘటనలు మరెక్కడా పునరావృత్తం కాకుండా ప్రభుత్వ పరంగా చర్యలు ఉంటాయన్నారు. అనంతరం గ్రామస్థులతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్‌రెడ్డి, అంకం సతీష్, హనుమాన్‌రెడ్డి, కోండ్ర రాంచందర్‌రెడ్డి, మసర్తి రమేష్, ఆకుల రాజిరెడ్డి, వాసం శ్రీనివాస్, ఆసాది హరీష్, శేఖర్, బేర మహేష్, రవి, పూదూరి శోభన్, నక్క విజయ్ కుమార్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న విప్ అడ్లూరి, ఎమ్మెల్యే సంజయ్

జీవన్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఖాయం

-ప్రభుత్వ విప్ అడ్లూరి

సారంగాపూర్, మార్చి8 (ఆంధ్రజ్యోతి) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఖాయం అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామానికి వచ్చిన సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన పై విధంగా స్పందించారు. జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకుడని విప్ లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ముఖ్యమంత్రితో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌నాతో పాటు పలువురు ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరినట్లు చెప్పారు. ఈ నెల 10వ తేదీన జీవన్‌రెడ్డి పదవిపై స్పష్టమైన ప్రకటన వస్తుందని పేర్కొనడంతో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

'ప్రయాణికుల సురక్షిత ప్రయాణానికి క్యూఆర్ కోడ్'



మాట్లాడుతున్న ఎస్పీ అశోక్ కుమార్

కోరుట్ల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల సురక్షిత ప్రయాణం కోసం ఆటోల్లో క్యూఆర్ కోడ్ ఏర్పాట చేస్తున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కోరుట్ల పట్టణంలో ఆటో యూనియన్ సభ్యులతో మెట్‌పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మై ఆటో ఈజ్ సేఫ్ కార్యక్రమంలో భాగంగా క్యూ ఆర్ కోడ్‌ను అందించి యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ఆటో యజమానులు తమ ఆటోలను క్యూఆర్ కోడ్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. జిల్లాలో 4000పైగా ఆటోలు ఉన్నాయని, ఇప్పటి వరకు 2093 మంది యజమానులు తమ ఆటోలకు క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసుకున్నారన్నారు. మహిళలు, యువతులు ఆటోలలో ప్రయాణించే ముందు వాహనంలో క్యూఆర్ కోడ్ ఉందో లేదో చూసుకోవాలని అన్నారు. పట్టణంలోని వివిధ ఆటో యూనియన్ సభ్యులను ఎస్పీ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు, ఎంపీడీవో మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ రామకృష్ణ, ఎస్ఐలు శ్రీకాంత్, శ్యాంరాజ్, నవీన్, రాంచంద్రుడు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు

-ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ షాలియానాయక్

మెట్‌పల్లి రూరల్, మార్చి, 8 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి చర్యలు తీసుకున్నట్లు ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ షాలియానాయక్ అన్నారు. వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన పనులను నిర్దేశించిన ఏప్రిల్ నెలాఖరు వరకు పూర్తి చేస్తామని అన్నారు. శనివారం మండలంలోని ఆత్మకూర్, మెట్లచిట్టాపూర్ గ్రామాల్లోని విద్యుత్ సబ్‌స్టేషన్లలో ఏర్పాటు చేసిన వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్లు, వెల్లుల్లలో 100కేవీఏ మూడు ట్రాన్స్‌ఫార్మర్లను ఆయన స్థానిక అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాక్యూమ్‌లతో సుమారు వేయి మంది రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలమన్నారు. గతంలో ఒకే బ్రేకప్‌పై రెండు లేక అంతకంటే ఎక్కువ ఫీడర్లు ఉండడం వలన విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు జరిగేవన్నారు. రైతులు తమ పంప్‌సెట్‌లకు విధిగా కెపాసిటర్లు బిగించుకోవాలని డీఈ గంగారం సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈలు గంగారం, రవీందర్, ఏడీఈ మనోహర్, ఏఈ అజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి


నూతన్(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన నమిలికొండ నూతన్(27) అనే యువకుడు చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. నూతన్ గ్రామంలో తన తల్లి రాజవ్వ, సోదరుడు నరేశ్‌లతో కలిసి ఉంటున్నాడు. ఈ ఏడాది జనవరి 9న తల్లి రాజవ్వ బంధువుల ఇంటికి వెళ్లగా, సోదరుడు నరేశ్ పని నిమిత్తం బయటకు వెళ్లాడు. నూతన్ కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న క్రమంలో మూర్ఛ వచ్చి పడిపోవడంతో మంటలు అంటుకున్నా యి. స్పృహలోకి వచ్చిన నూతన్ కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు మండల కేంద్రంలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా మారడంతో హైదరాబాద్‌కు తరలించారు. రెండు నెలల పాటు చికిత్స పొందు తూ శనివారం మృతిచెందాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమాకాంత్ తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తాజా, మాజీ సర్పంచ్ శంకర్ కోరారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కరీంనగర్ క్రైం, మార్చి 8(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న గుర్తుతెలియని వ్యక్తి(60) శనివారం వేకువజామున మృతి చెందాడని ప్రభుత్వ ఆసుపత్రి అవుట్‌పోస్టు హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ తెలిపారు. మాతాశిశు కేంద్రం వద్ద అపస్మారక స్థితిలో కిందపడి ఉన్న గుర్తుతెలియని వ్యక్తిని ఈ నెల 6న అవుట్‌పోస్టు హోంగార్డు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడని పేర్కొన్నారు. మృతుడి వద్ద గుర్తింపునకు ఆధారాలు లభించలేదని, గుర్తించినవారు వెంటనే రెండో ఠాణా పోలీసులు లేదా ప్రభుత్వ ఆసుపత్రిలోని అవుట్ పోస్టుకు సమాచారం అందించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

చందుర్తి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని కోరుట్ల-వేములవాడ ప్రధాన రహదారిలో కల్వర్టు మూల మలుపు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్థుల కథనం ప్రకారం.. మల్యాలకు చెందిన పోతరాజు గంగాధర్ చందుర్తి నుంచి మల్యాలకి వెళుతుండగా, సనుగుల గ్రామానికి చెందిన శివరాత్రి రమేష్ మల్యాల నుంచి చందుర్తికి వస్తున్నారు. మల్యాల గ్రామంలోని కల్వర్టు వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం వేములవాడలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. గంగాధర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు : ముగ్గురికి గాయాలు

జమ్మికుంట రూరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తనుగుల గ్రామం వద్ద బైక్‌ను కారు ఢీకొట్టడంతో దంపతులతో పాటు వారి కూతురు తీవ్రగాయాలపాలయ్యారు. కోరపల్లి గ్రామానికి చెందిన పింగిలి శ్రీకాంత్, భార్య జ్యోతిష్మ, కుమార్తెతో కలిసి బైక్‌పై వావిలాల గ్రామానికి వెళ్లారు. తిరిగి వస్తుండగా మార్గమధ్యలో తనుగల సమీపంలో వీరి బైక్‌ను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. అటువైపుగా వస్తున్న డాక్టర్ చందన క్షతగాత్రులను గమనించి సంఘటన స్థలంలో ప్రాథమిక వైద్యం అందించారు. అనంతరం 108లో జమ్మికుంట ఆసుపత్రికి తరలించారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు

● 21 మందికి జరిమానా విధించిన న్యాయమూర్తి

ఎల్లారెడ్డిపేట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడంతో పాటు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై రమాకాంత్ శనివారం హెచ్చరించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం, మద్యం సేవించి వాహనాలు నడిపిన 21 మందిని కోర్టులో హాజరుపరచగా సిరిసిల్ల రెండవ అదనపు న్యాయమూర్తి జయశ్రీ ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమానా విధించారని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు తప్పవని హెచ్చరించారు. ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ వివరించారు.

నకిలీ పురుగు మందులు విక్రయించిన వారిపై కేసు

బోయినపల్లి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): రైతుకు నకిలీ పురుగుల మందు విక్రయించిన పెస్టిసైడ్స్ యజమానితో పాటు సదరు కంపెనీ ప్రమోటర్‌పై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. నీలోజిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర అనిల్ తన మొక్కజొన్న పంటకు పురుగు మందు కోసం వెంకట్రావుపల్లి సమీపాన ఉన్న హెచ్‌టీఆర్ కిసాన్ అగ్రిమాల్ దుకాణానికి వెళ్లాడు. రైతు కోరిన పురుగుల మందు కాకుండా షాప్ యజమాని మరొక కంపెనీకి చెందిన నకిలీ పురుగుల మందును విక్రయించాడు. రైతు పురుగుల మందులు వాడగా మొక్కజొన్న పూర్తిగా దెబ్బతిన్నది. న్యాయం కోసం ఎస్ఐని ఆశ్రయించగా షాప్ యజమాని శ్యాంతోపాటు కంపెనీ ప్రమోటర్ గట్టుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మల్యాలలో చోరీ

మల్యాల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మల్యాల మండలకేంద్రంలో శుక్రవారం రాత్రి కొక్కుల మల్లేశ్వరి అనే మహిళ ఇంటిలో దొంగతనం జరిగింది. మల్లేశ్వరి ఇంటిలోని ఓగదికి తాళంవేసి మరోగదిలో నిద్రిస్తుండగా తాళం పగులగొట్టి దుండగులు అరతులం బంగారం ఎత్తుకెళ్లారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. మల్లేశ్వరి కొడుకు మహేష్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుపుతున్నారు.

జగిత్యాలలో దొంగతనం

జగిత్యాల క్రైం, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లిలో శుక్రవారం అర్ధరాత్రి చోరీజరిగింది. శ్రీకోటి రాంబ్రహ్మచారి అనే వ్యక్తి శుక్రవారం తన బంధువుల ఇంటికి వెళ్లి శనివారం ఉదయం ఇంటికి రాగా ఇంటితాళాలు పగులగొట్టి ఉన్నాయి. దొంగలు ఇంట్లోకి చొరబడి బీరువా తాళాలు పగులగొట్టి రూ.40వేల నగదుతోపాటు మూడు గ్రాముల బంగారం అపహరించుకవెళ్లారు. బాధితుడుఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్‌పోలీసులు సంఘటనస్థలాన్ని పరిశీలించివేలి ముద్రలు సేకరించి కేసునమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు పేర్కొన్నారు.

మహిళ అదృశ్యం

మల్యాల, మార్చి 8(ఆంధ్రజ్యోతి): మల్యాల మండలంలోని ఓగులాపూర్‌కు చెందిన జేశెట్టి వెంకవ్వ అనే మహిళ అదృశ్యమైనట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. గురువారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు భర్త గంగన్న ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆపరేటర్‌కు గాయాలు

రామగిరి, మార్చి 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని రామయ్యపల్లె బస్‌స్టాప్ వద్ద శనివారం రాత్రి ఇసుక లారీ ఢీకొన్న ప్రమాదంలో ఏఎమ్మార్ కంపెనీలో ఆపరేటర్‌గా పనిచేసే రాచకొండ శంకర్ తీవ్రంగా గాయపడ్డాడు. నాగేపల్లి గ్రామానికి చెందిన శంకర్ డ్యూటీకి వెళ్తున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకొంది. మధ్యాహ్నం రోడ్డు అడ్డంగా చెట్టు విరిగి పడినా తొలగించకపోవడంతో ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. ఈ ప్రమాదంలో శంకర్ రెండు కాళ్లు విరిగాయి. గాయపడిన వ్యక్తిని హుటహుటిన ఆసుపత్రికి తరలించారు.

అదృశ్యమైన వృద్ధురాలు మృతి

కథలాపూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తక్కళ్లపల్లికి చెందిన గుగ్గిళ్ళ గంగు అనే వృద్ధురాలు రెండు రోజుల కిందట ఇంటి నుంచి వెళ్ళి అదృశ్యం కాగా మృతదేహం సారంగపూర్ మండలంలోని రేచపల్లె ఎస్సారెస్పీ కాలువలో లభ్యమైంది. సారంగాపూర్ పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో శవాన్ని కథలాపూర్ పోలీసులు కోరుట్ల ప్రభుత్వఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం పంపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై నవీన్ తెలిపారు.

పాముల సంరక్షకుడు

● పాములు పట్టడమే రవీందర్ జీవనాధారం


పామును పట్టుకునే తీరును వివరిస్తున్న రవీందర్

ఓదెల, మార్చి 8(ఆంధ్రజ్యోతి): విషసర్పాలను పట్టుకొని వాటిని అడవిలో వదిలిపెడుతున్నాడు ఓదెల మండలానికి చెందిన ఎంబాడి రవిందర్. ఎనిమిదేళ్ల నుంచి విషసర్పాలను పడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఓదెల మండలంలో పాముల సంరక్షకుడిగా, పాముల రవి అంటే తెలియని వారు ఉండరు. ఏ సమయంలోనైనా ఫోన్‌చేస్తే చాలు ఎటువంటి పామునైనా పట్టుకొంటాడు. జాగ్రత్తలు తీసుకుంటూ పాములను చాకచక్యంగా పట్టుకుంటున్నాడు. కౌలు రైతుగా బతుకు బండిని లాగుతూ అదనపు ఆదాయం మార్గాలను వెతికాడు. అతడి తాత నర్సయ్య పాములు పట్టడాన్ని వారసత్వంగా ఎంచుకున్నాడు. పాములను పట్టడం, పాము కాటుకు మందు ఇస్తున్నాడు. ఎక్కడైనా పామును కొట్టి చంపితే అక్కడికి చేరుకొని వాటిపై అవగాహన కల్పిస్తున్నాడు. ఓదెల మండలంతోపాటు సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్, జమ్మికుంట మండలంలోని పలు గ్రామాల్లో 1500లకు పైగా పాములను పట్టుకొని నివాసాలకు దూరంగా, మానేరు తీరాన, గుట్టల ప్రాంతాల్లో, చెట్లపొదల్లో, మైదాన ప్రాంతాల్లో వదిలిపెడుతాడు. పాములు పడుతుండడంతో క్రమంగా అతడి పేరు పాముల రవిగా మారింది. ఇండ్లలో, ఇంటి వద్దనున్న గడ్డి కుప్పల్లో పాము కనబడితే చాలు వెంటనే రవికి కాల్ చేస్తారు.

● వ్యవసాయం మానుకొని..

ఓదెలకు చెందిన ఎంబడి రవి కౌలుకు చేద్దామంటే భూములు దొరకకపోవడంతో ఇక చేసేది లేక వ్యవసాయం మానుకొని పాములను పట్టడమే వృత్తిగా మలుచుకున్నాడు. పాములు పడితే చాలు డిమాండ్ చేయకుండా వారు ఇచ్చినంత తీసుకొంటాడు. కొన్నిసార్లు పాముకు రూ.200 నుంచి రూ.వెయ్యి కూడా ఇస్తారు. ఇంటిలోని పాములను పట్టి వాటిని, కుటుంబ సభ్యులను రక్షించడంలో తృప్తి ఉందన్నాడు.

● పాములుంటే పంట దిగుబడి

పాముల ప్రత్యేకత, వాటి వల్ల ఉపయోగాలను రైతులకు వివరిస్తాడు రవి. పాములు ఉంటే పంటల్లో ఎలుకల సంఖ్య తగ్గి దిగుబడికి ఉపయోగపడతాయి. రైతులు జాగ్రత్తగా నడిచి పొలాలకు వెళ్ళాలి. భయాందోళనలకు గురై పాములను చంపడం వల్ల అవి కనుమరుగై పోతున్నాయి. వరి పంటల్లో ఎలుకల సంఖ్య అధికమై ఎకరానికి కనీసం 50 కిలోల చొప్పున ధాన్యం తగ్గిపోతుంది.

పాములు.. భయంతోనే కాటు వేస్తాయి

- ఎంబడి రవీందర్, ఓదెల



చెట్ల మధ్యలో నుంచి వెళ్తుంటే పాములు భయంతోనే పడగవిప్పుతాయి. వాటిని చూసి భయపడకుండా వాటికి దూరంగా ఉండి బయటికి పంపించాలి. అలాగే విషంతోనే విషం విరుగుడు మందులు కనిపెట్టారు. ఇక పాములను చంపడం వల్ల మందుల కొరత ఏర్పడుతుంది. ఎవరైనా 9948724305 నంబర్ కు కాల్ చేస్తే వచ్చి పాములను పట్టుకొని వెళతాను.

పెద్దపులి ఆనవాళ్లు గుర్తింపు

● గేదెపై దాడి చేసినట్లు నిర్ధారణ

వేములవాడ టౌన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఫాజుల్‌నగర్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉప్పరి నారాయణకు చెందిన గేదెపై పులి దాడి చేసింది. వేములవాడ ఎఫ్ఆర్వో ఖలీలుద్దిన్ సంఘటన స్థలానికి చేరుకుని ఆనవాళ్లను పరిశీలించారు. ఫాజుల్‌నగర్ అటవీ ప్రాంతంలో అధికారులు సేకరించిన ఆనవాళ్ల పెద్దపులి వేనని నిర్ధారించారు. కొడిమ్యాల మండలం కొండాపూర్ ప్రాంతం నుంచి పులి వచ్చినట్లు అధికారులు భావిస్తున్నారు. రోజుకు 5 కిలోమీటర్ల మేర పులి ప్రయాణిస్తుందని, అటవీ ప్రాంతంలో వ్యవసాయానికి వెళ్లే రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

పులి సంచారంతో భయం భయం

వేములవాడ రూరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్‌నగర్ అటవీ ప్రాంతంలో పులి సంచరిస్తున్న ఆనవాళ్లు బయటపడటంతో భయం నెలకొంది. ఫాజుల్‌నగర్ శివారులో పులి పాద ముద్రలు రైతులకు కనిపించాయి. దీంతో రైతులు పొలాల వద్దకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఫారెస్ట్ అధికారులు పులి తిరుగుతున్నట్లు ప్రకటన చేయకపో వడంతో ఫాజుల్‌నగర్, నూకలమర్రి, నమిలి గుండుపల్లి, వట్టెంల రైతులు ఆందోళన చెందుతున్నారు.

సిద్దిపేట జిల్లాలో రోడ్డు ప్రమాదం..

● కొత్తపల్లి వాసి మృతి

గంభీరావుపేట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) సిద్దిపేట జిల్లాలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గంభీరావుపేట మండలం కొత్తపల్లికి చెందిన బట్టలవ్యాపారి మృతిచెందాడు. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. గంభీరావుపేట మండలం కొత్తపల్లి చెందిన బట్టల వ్యాపారి ముత్తయ్య (75) దుబ్బాక మండలం పోతారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ద్విచక్ర వాహనంపై నిత్యం బట్టల వ్యాపారం చేస్తు ముత్తయ్య జీవనం సాగిస్తాడు. బట్టల వ్యాపారంలో బాగంగా ద్విచక్ర వాహనంపై ముత్తయ్య దుబ్బాక వెళ్ళి కొత్తపల్లి తిరిగి వస్తుండగా, పోతారం వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకోట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ముత్తయ్యను 108 వాహనంలో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరళించారు. చికిత్స పొందుతూ ముత్తయ్య మృతి చెందాడు. మృతుడి కుమారుడు శ్రీనివాస్ పిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు దుబ్బాక ఎస్ఐ గంగారాజు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

మంథని, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సత్యసాయినగర్ లో 20క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ రమేష్ శనివారం తెలిపారు. శ్రీపాద సతీష్ అనే వ్యక్తి ఆటోలో 20 క్వింటాళ్ళ బియ్యాన్ని అక్రమంగా రవాణాచేస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యాన్ దగ్ధం

సిరిసిల్ల క్రైం, మార్చి 8(ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలంలోని బద్దెనపల్లి గ్రామ సమీపంలోని టెక్స్‌టైల్ పార్క్ వద్ద శనివారం రాత్రి టీజీ 25టీ 0232 నంబర్‌గల వ్యాన్ ప్రమాదవశాత్తు దగ్ధమైంది. వ్యాన్ యజమాని, అతడి భార్య, కొడుకులకు ప్రమాదం తృటిలో తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బద్దెనపల్లిలోని టెక్స్‌టైల్ పార్క్‌లో నివసిస్తున్న మహేశ్ తన వ్యాన్‌లో భార్య, ఆరేళ్ల కొడుకుతో కలిసి కరీంనగర్ నుంచి టెక్స్‌టైల్ పార్క్‌కు వస్తుండగా ఒక్కసారి పొగలు రావడంతో డ్రైవర్, వాహన యజమాని వ్యాన్‌లో నుంచి దిగి ప్రాణాలు కాపాడుకున్నారు. అప్పటికే పొగల నుంచి మంటలు అంటుకున్నాయి. దీంతో స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు. సిరిసిల్ల అగ్నిమాపక అధికారి ఎస్ నరేందర్ అగ్నిమాపక వాహనంతో సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అర్పివేశారు. ఈ ప్రమాదంలో వ్యాన్ దాదాపు మంటల్లో దగ్ధమైంది. 2024లో కొనుగోలుచేసిన వ్యాన్ అయినందున దాదాపు రూ. 32లక్షల నష్టం వాటిల్లినట్లు చెప్పారు. షార్ట్‌సర్క్యూట్ వల్ల వ్యాన్ దగ్ధమైనట్లు తెలిపారు.

కోటిన్నరకు శఠగోపం పెట్టిన జ్యువెల్లరీ యజమాని

● పది రోజుల క్రితమే కుటుంబంతో పరారీ ● 708 గ్రాముల బంగారం, 52 లక్షలు, కిలో వెండితో జంప్


షాపు వద్ద బాధితులు

మంథని, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మంథని పట్టణంలోని ధనలక్ష్మి జ్యువెల్లరీ యజమాని సుమారు కోటిన్నర రూపాయలకు పైగా ప్రజల నెత్తిన శఠగోపం పెట్టి పరారయ్యాడు. నమ్మి అప్పులు ఇచ్చిన వారిని, తక్కువ ధరకే బంగారం, వెండి ఇస్తానంటే నమ్మిన వారిని, వివాహ ఆభరణాలు తయారీకి బంగారం ఇచ్చిన వారికి షాపుయజమాని, కుటుంబ సభ్యులు కోటిన్నరకు పైగా ఎగవేసినట్లు శనివారం బహిర్గతమైంది. గతనెల 25వ తేదీనే సదురు షాపు యాజమాని తోరత్ సీతారాం, భార్య, కొడుకులు ప్రవీణ్, ప్రశాంత్‌లతో కలిసి పరారయ్యాడు. సీతారాం కుటుంబం ఇంట్లో, రెండు షాపుల్లో కనిపించకుండా పోవడంతో తొలుత చుట్టుపక్కలవారు, స్థానికులు, కుంభ మేళాకు వెళ్లినట్లు భావించారు. అయితే కుటుంబంలో అందరి సెల్‌ఫోన్లు పనిచేయకుండా పోవడంతో వారు పారిపోయినట్లు ఆలస్యంగా గుర్తించారు. దీంతో చేసేది ఏం లేక రెండు షాపు వద్ద శనివారం బాధితులు సమావేశం కావాలని మూడురోజుల క్రితం ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. శనివారం బాధితులంతా కలిసి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. బాధితులు చెప్పిన ప్రకారం.. సీతారాం కుటుంబం మోసం చేసిన బాధితులు 51మంది ఉన్నట్లు తెలిపారు. 708గ్రాముల బంగారం, 52లక్షల నగదు, కిలోవెండి తీసుకున్నట్లు తెలిపారు. బాధితుల్లో అధికంగా ఇంటి యజమాని శారద వద్ద 5లక్షలు, తులంన్నర బంగారం, మరో ఇంటి యజమాని చంద్రశేఖర్ రూ.6లక్షల నగదు, 10తులాల బంగారం తీసుకున్నటు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన సీతారాం దాదాపు 20ఏళ్ల క్రితం మంథనికి వచ్చి జ్యువెల్లరీ షాపు నిర్వహించి అందరినీ నమ్మించాడు. భారీగా నగదు, బంగారం, వెండితో ఉడాయించారు. ఇంకా ముందుకు రాని బాధితులు ఉన్నట్లు సమాచారం. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

తెల్లారితే పెళ్లి.. ఉరి వేసుకుని వరుడు ఆత్మహత్య


కిరణ్ (ఫైల్)

మెట్‌పల్లి రూరల్, మార్చి, 8 (ఆంధ్రజ్యోతి): తెల్లవారితే పెళ్లి పీటలు ఎక్కాల్సిన వరుడు లక్కపంల్లి కిరణ్(37) శనివారం తెల్లవారుజామున ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. జగిత్యాలజిల్లా మెట్‌పల్లి మండలం రామచంద్రంపేటకు చెందిన కిరణ్‌కు అదే గ్రామానికిచెందిన యువతితో ఆదివారం వివాహం జరగాల్సిఉంది. వరుడి ఇంటిలో శుక్రవారం రాత్రి హల్దీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం వరుడు గోరింటాకు పెట్టుకుని ఇంటిలోని ఓగదిలో పడుకోవడానికి వెళ్లాడు. శనివారం ఉదయం వరుడు పడుకున్న గదిని శుభ్రం చేయడానికి కుటుంబ సభ్యులు తలుపులు తెరవగా ఫ్యానుకు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. లక్కంపల్లి కిరణ్‌కు ఉన్న ఆరోగ్య సమస్యలతో వివాహం తర్వాత ఏమైనా సమస్యలు వస్తాయేమోని మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకుని ఉంటాడని కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహానికి మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం చేయించారు. కిరణ్ తల్లి లక్కంపల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎక్సైజ్ సూపరింటెండెంట్, సీఐల సస్పెన్షన్

సిరిసిల్ల క్రైం, మార్చి 8(ఆంధ్రజ్యోతి): జిల్లా ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్ ఎస్ పంచాక్షరిని, ఎక్సైజ్‌శాఖ సిరిసిల్ల ఇన్‌స్పెక్టర్ గులాం ముస్తాఫాను సస్పెండ్‌చేస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ఎం రిజ్వీ, వరంగల్ ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్‌లు శనివారం వేర్వేరుగా ఉత్తర్వులు జారీచేశారు. సిరిసిల్ల పట్టణంలోని చిత్ర బార్‌అండ్‌రెస్టారెంట్‌కి ట్రేడ్‌లైసెన్స్ లేకుండానే 2బిలైసెన్స్ రెన్యువల్ చేసి తప్పుడు నివేదికలు సమర్పించినందుకు క్రమశిక్షణ చర్యలకింద సస్పెండ్ చేస్తున్నట్లు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఇద్దరుఎక్సైజ్ శాఖ అధికారులు సస్పెండ్ కావడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు

● ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


మానకొండూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థుల విన్యాసాలు

మానకొండూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్‌లోని మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో శనివారం రాత్రి స్కూల్‌డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీత వేస్తుందన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు నూతన మెనూను ప్రవేశపెట్టిందన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా తయారు కావాలని కోరారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా గురుకుల పాఠశాలల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని ఆయన సూచించారు. అంతకుముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్‌సీవో అంజలి, ఎంఈవో మధుసుధనాచారి, కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు



యువకుల అరెస్టు చూపుతున్న పోలీసులు

మెట్‌పల్లి రూరల్, మార్చి, 8 (ఆంధ్రజ్యోతి) : గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసి రెండు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. శనివారం మెట్‌పల్లి పోలీసుస్టేషన్‌లో ఎస్సై కిరణ్‌కుమార్‌తో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వెల్లడించారు. శనివారం ఎస్సై కిరణ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి మండలంలోని వేంపేట గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేపట్టారు. అదే సమయంలో ద్విచక్ర వాహనంపై ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్రాపూర్‌తండాకు చెందిన అజ్మీర్ శ్రీనివాస్ నాయక్, సాయినాయక్‌లు వస్తుండగా వారిని ఆపి తనిఖీ చేయగా 200 గ్రాముల గంజాయి గుర్తించినట్లు తెలిపారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని గంజాయి స్వాధీనం చేసుకుని మెట్‌పల్లి పోలీసుస్టేషన్‌కు తరలించామన్నారు. వారిని విచారించగా నిర్మల్ జిల్లా కొమ్మగూడెం గ్రామానికి చెందిన చౌహాన్ రమేష్‌నాయక్ వద్ద రూ.3వేలకు గంజాయిని కొనుగోలు చేసి మెట్‌పల్లిలో విక్రయించడానికి తీసుకువస్తున్నట్లు తెలిపారన్నారు. వారి వద్ద ఉన్న ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లు, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అజ్మీర్ శ్రీనివాస్‌నాయక్, సాయినాయక్‌లను రిమాండ్‌కు తరలించగా పరారీలో ఉన్న చౌహాన్ రమేష్ నాయక్ పట్టకుంటామని సీఐ తెలిపారు.

కోరిన కోరికలు తీర్చే ఉగ్ర నరసింహుడు

● నేటి నుంచి నల్లగొండలో బ్రహ్మోత్సవాలు ● 11న కల్యాణం


కొండపై కొలువుదీరిన లక్ష్మీనరసింహస్వామి

ఇల్లందకుంట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): కోరిన కోరికలు తీర్చే కొండంత దేవుడు నల్లగొండ గుట్టపై వెలసిన లక్ష్మీ నరసింహస్వామి. ఇల్లందకుంట మండలంలోని చిన్నకోమటిపల్లి గ్రామశివారులో 15 ఎకరాల విస్తీర్ణంలో ఎత్తైన కొండపైన విశాలమైన ప్రదేశంలో 200ఏళ్ల క్రితం వెలిశాడు ఉగ్ర నరసింహస్వామి. ఇల్లందకుంట మండల కేంద్రానికి 5కిలో మీటర్లు చిన్నకోమటిపల్లి గ్రామానికి 2కిలో మీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంటుంది. ఈ ఆలయం భక్తుల విరాళాలతోనే అభివృద్ధి చెందుతోంది. ఇప్పటివరకు గ్రామస్థులు రూ.15లక్షల విరాళాలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఆలయాన్ని ఏ అధికారి.. పాలకులు పట్టించకోవడం లేదు. ప్రభుత్వం స్పందించి ఆలయానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లయితే మరింత అభివృద్ధి చెందుతుంది.

● నేటి నుంచి బ్రహ్మోత్సవాలు..

స్వామివారిబ్రహ్మోత్సవాలు ఆదివారంనుంచి ప్రారంభంకానున్నాయి. ఈనెల9న విశ్వక్సేన ఆరాధన, స్వస్తీ వచనం, స్తంభపూజ, అంకురార్పణ, రక్షబంధనం, ఋత్విక్‌కరణం, 10న స్వామివారికి ఫల పంచామృత అభిషేకం, తీర్థప్రసాదవితరణ, 11న కల్యాణం అత్యంత వైభవంగా జరుగుతాయి. తీర్థ ప్రసాదవితరణ, మహాఅన్నప్రసాద కార్యక్రమం, సాయంత్రం గ్రామ పురవీధుల గుండా ఉత్సవమూర్తుల ఊరేగింపు. 12న బండ్లు తిరుగుట, ఉత్సవాల ఊరేగింపు జరుగును. బ్రహ్మోత్సవాలకు ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

నిత్యం పూజలు చేస్తుంటాం.

- తెల్లవర్జుల ప్రదీప్‌శర్మ, ఆలయ అర్చకుడు, చిన్నకోమటిపల్లి



ఆలయంలో స్వామివారికి నిత్యపూజలు జరుగుతుంటాయి. ప్రభుత్వం దూప, దీప, నైవేద్య నిధులు అందించినట్లయితే బాగుంటుంది. ఈ ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. భక్తుల విరాళాలతోనే నిత్యవిధి కార్యక్రమాలు చేపడుతున్నాం.

యుద్ధప్రాతిపదికన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లు మంజూరు

● ఎస్‌ఈ మేక రమేష్‌బాబు

గణేశ్‌నగర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : రైతులకు యుద్ధ ప్రాతిపదికన వ్యవసాయ విద్యుత్ సర్వీస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నామని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ రమేష్‌బాబు తెలిపారు. సర్కిల్ పరిధిలో ఇప్పటివరకు లక్షా 9వేల సర్వీసు కనెక్షన్లు ఉన్నాయని, 2024 నుంచి 2025 ఫిబ్రవరి వరకు 1350 మంజూరు చేశామని అన్నారు. 2023 సంవత్సరంతో పోల్చుకుంటే దాదాపు 30 శాతం పెరిగినట్లు చెప్పారు. పంట కోతలవగానే ఏప్రిల్, మే, జూన్‌లో వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతం చేస్తామన్నారు.

అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

మెట్‌పల్లిటౌన్, మార్చి 8(ఆంధ్రజ్యోతి) : విలేకరి ముసుగులో అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్న పట్టణానికి చెందిన గట్టిపల్లి రాజశేఖర్‌ను అరెస్ట్ చేసినట్లు మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి శనివారం తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం.. పట్టణానికి చెందిన రాజశేఖర్ గత కొంత కాలంగా ఆర్‌ఆర్ న్యూస్ పేరిట యూట్యూబ్ చానల్ నిర్వహిస్తూ విలేకరి ముసుగులో అమాయక ప్రజలను, వ్యాపారులను, ప్రభుత్వ అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. అమాయక ప్రజలను చూసి తను విలేఖరిని అని పోలీస్‌లతో పరిచయాలు ఉన్నాయని చెప్పి పైరవీలు చేసి డబ్బులు సంపాదించేవాడని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రెండు, మూడు సార్లు సీఐ నిరంజన్‌రెడ్డి వద్దకు బాధితులను తీసుకెళ్లి అక్రమంగా డబ్బులు వసూలు చేయాలని చూశాడు. సీఐ పైరవీలకు అవకాశం ఇవ్వకుండా బాధితులతో నేరుగా మాట్లాడి సమస్య పరిష్కారించడంతో సీఐపై కక్ష పెంచుకుని ఆయన ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ప్రయత్నించాడు. సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు ప్రచురితం చేశాడు. ఒకరిని బెదిరించి బ్లాక్ మెయిల్ చేసిన సంఘటనలో మెట్‌పల్లి ఎస్ఐ కిరణ్ కుమార్‌కు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసి రాజశేఖర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

కల్వాల ప్రాజెక్టును పట్టించుకోరా..?

● వృథాగా పోతున్న సాగునీరు
● సొంత డబ్బులతో తాత్కాలిక మరమ్మతులు చేయించుకున్న రైతులు

శంకరపట్నం, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): శంకర పట్నం మండలంలోని కల్వల ప్రాజెక్టుకు రెండేళ్ల క్రితం గండి పడింది. అప్పటి ప్రజాప్రతినిధుల ఆదే శాలతో అధికారులు అప్పటికప్పుడు తాత్కాలిక మరమ్మతులు చేసి రైతులకు సాగునీరు అందించారు. వర్షాకాలంలో వరద ఉధృతి పెరగడంతో రింగ్ బండు తెగి నీరు దిగువకు పోయింది. ఇప్పటి వరకు గండి పడిన ప్రాజెక్టును ప్రజాప్రతినిధులు పరిశీలించలేదు. కల్వల ప్రాజెక్టు ద్వారా శంకరపట్నం మండలం, వీణవంక మండలానికి



కల్వల ప్రాజెక్టు కట్ట తెగిపోకుండా సంచుల్లో మట్టి నింపి కట్టకు అడ్డుగా వేస్తున్న రైతులు

సాగునీరు అందుతుంది. ఓ వైపు అధికార పార్టీ ఎమ్మెల్యే మరోవైపు ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నారు. ఈ ప్రాజెక్టు మరమ్మతులు ఎవరూ పట్టించుకోకపోవడంతో తమ పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా అయ్యిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాజెక్టు కింద 3500 ఎకరాలకు పైగా భూమి సాగు అవుతుంది. గద్దపాకకు చెందిన 80 మత్స్యకార కుటుంబాలు ఈ ప్రాజెక్టు మీద ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు.

● గొలుసుకట్టు చెరువులకు అనుసంధానంగా..

ప్రాజెక్టు కింద సాగు చేసుకునే రైతులందరూ కలిసి యాసంగిలో కొంత డబ్బు జమ చేసి తాత్కాలికంగా గండికి అడ్డుగా కట్టు నిర్మించారు. కల్వల శివారులో ఈ ప్రాజెక్టును గొలుసు కట్టు చెరువులకు అనుసంధానంగా నిర్మించారు. వర్షాకాలంలో హుస్నాబాద్, చిగురు మామిడి, సైదాపూర్, శంకరపట్నం మండలాల్లో కురిసిన వర్షపు నీరు గొలుసుకట్టు చెరువుల ద్వారా ఏర్పడిన వాగులు, ఒర్రెల ద్వారా వచ్చే నీరు కల్వల శివారులో నిర్మించిన ఈ ప్రాజెక్టులోకి చేరుతుంది. ఈ నీరు ప్రవహించే మార్గంలో సైదాపూర్ మండలం సోమారం శివారులో కాకతీయ కాలువకు ఒక ఎస్కేప్ ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో కెనాల్‌లో ఉన్న నీటిని విడుదల చేయడానికి దీన్ని వినియోగిస్తారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ఎస్కేప్ ద్వారా దిగువకు వదిలిన నీరు కేశవపట్నం, ముత్తారం, ఎరడపల్లి, అర్కండ్ల, గద్దపాక వాగుల మీదిగా కల్వల చెరువులో చేరుతుంది. ఆయా ప్రాంతాల రైతులు వాడుకోగా మిగిలిన నీటిని గండి ద్వారా వృథాగా కిందికి పోనివ్వకుండా రైతులు కొంత నిధులు సమకూర్చుకొని తాత్కాలికంగా కట్ట ఏర్పాటు చేసుకొని నీటిని సాగుకు తరలించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ వేసవిలో ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రాజెక్టుకు మరమ్మతులు చేయాలి

- అమృత ప్రభాకర్, రైతు, వీణవంక



ప్రాజెక్టు గండి పడడంతో నీరు లేక సాగు చేసుకోవడం ఇబ్బందిగా మారింది. తాత్కాలిక మరమ్మతులకు 20 వేల రూపాయలు అందించాను. కల్వల ప్రాజెక్టుకు వేసవిలో మరమ్మతులు చేసి వానాకాలంలో రైతులకు సాగునీరు అందించాలి.



కాకతీయ కెనాల్ ఎస్కేప్ ద్వారా వెళ్తున్న నీరు

చి'వరి'కి సాగునీరందేదెలా..?

● 9వ ప్యాకేజీ కాల్వలో నిండిపోయిన తుంగ, మట్టి
● సాగునీటి కోసం రైతులు ఎదురుచూపులు

ఎల్లారెడ్డిపేట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మల్కపేట జలాశయం నుంచి ఎల్లారెడ్డిపేట మండలానికి సాగు నీరందించే 9వ ప్యాకేజీ కాల్వ పొడవునా తుంగ, మట్టితో నిండిపోయింది. షటరు వద్ద ఏపుగా పెరిగి తుంగ నీటి ప్రవాహానికి అడ్డంకిగా మా రింది. కాల్వంతా మట్టితో దర్శనమిస్తోంది. మండలంలోని దేవునిగుట్ట తండా, రాజన్నపేట, అల్మాస్‌పూర్, రాచర్లగొల్లపల్లి, బాకురుపల్లితండా, తిమ్మాపూర్ తదితర గ్రామాల్లోని రైతులు సాగు చేసిన వరి పంటలు భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో ఎండిపోతున్నాయి. పంటలను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 3టీఎంసీల సామర్థ్యంగల మల్కపేట జలాశయంలో 0.75 టీఎంసీల నీళ్లు ఉండడంతో 9వ ప్యాకేజీ కాల్వ ద్వారా మెట్ట ప్రాంతానికి గోదావరి జలాలు అందించాలని 20 రోజుల క్రితం సంబంధిత శాఖ అధికారులను ఆదేశించింది. ఆ దిశగా అధికారులు కాల్వలో పేరుకుపోయిన మట్టి, తుంగను నామమాత్రంగా తొలగించారు. నాలుగు రోజుల పాటు మల్కపేట జలాశయం నుంచి ఎగువ ప్రాంతానికి నీరు వచ్చి నిలిచిపోయింది. జలాశయం నుంచి తరలించేందుకు నీళ్లు లేవని సంబంధిత శాఖ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. శ్రీరాజరాజేశ్వర జలాశయం నుంచి 1టీఎంసీ నీటిని పంపింగ్ ద్వారా మల్కపేట జలాశయాన్ని నింపితే 9వ ప్యాకేజీ కాల్వకు సాగునీరు సరఫరా అవుతుందని ప్రభుత్వానికి నివేదించారు. స్పందించిన ప్రభుత్వం 0.50 టీఎంసీ విడుదల చేసేందుకు అంగీకరించడంతో ఐదు రోజుల క్రితం అధికారులు ప్రారంభించారు. నీరు మల్కపేట జలాశయానికి వచ్చి చేరుతోంది. ధర్మారం గ్రామ శివారులో ఉన్న 9వ ప్యాకేజీ కాల్వ షటరును అధికారులు పైకెత్తి నీటిని సరఫరా చేస్తున్నారు. షటరు వద్ద తుంగ ఏపుగా పెరిగింది. కాల్వలో భారీగా మట్టి పేరుకుపోయింది. సాగునీరు వస్తుందని ఎగువ ప్రాంతంలోని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. కాల్వ ఇలా ఉంటే చివరికి సాగునీరు అందేదెలాగని..? అన్నదాతలు ప్రశ్నిస్తున్నారు. కాల్వలోని తుంగ, మట్టిని తొలగించి తమ సాగు నీటి కష్టాలను తీర్చాలని వేడుకుంటున్నారు.



మల్కపేట జలాశయం 9వ ప్యాకేజీ కాల్వ షటరు వద్ద నిండిపోయిన తుంగ

పంటలు కాపాడేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు..

- కిషోర్‌కుమార్, 9వ ప్యాకేజీ ఈఈ

ఎల్లారెడ్డిపేట మండలంలోని దేవునిగుట్ట తండా, రాచర్లగొల్లపల్లి, బాకురుపల్లితండా, తిమ్మాపూర్, రాజన్నపేట, అల్మాస్‌పూర్ గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటి సాగు చేసిన పంటలు ఎండిపోతుండడంతో ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మల్కపేట జలాశయం నుంచి 9వ ప్యాకేజీ కాల్వ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు చేపట్టాం. పంటలు కాపాడేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేశాం. కాల్వలో సాగునీరు వెళ్లేందుకు అడ్డుగా ఉన్న మట్టిని తొలగించాం. ప్రస్తుతం నీరు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను పూర్తిచేశాం. కాల్వలో పేరుకుపోయిన మట్టి, తుంగను మే మాసంలో పూర్తిగా తొలగిస్తాం.

కలెక్టర్‌కు మహిళా శక్తిమాన్ అవార్డు ప్రదానం



కలెక్టర్ పమేలా సత్పతికి అవార్డు అందిస్తున్న ప్రతినిధులు

కరీంనగర్ కల్చరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ, జిల్లా నాటక సమాజాల సమాఖ్య, కళారవళి సోషియో కల్చరల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి మహిళా శక్తిమాన్ అవార్డు ప్రదానం చేశారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ముందడుగు వేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థల ప్రతినిధులు గుండ్ర కృపాదానం, మాడిశెట్టి గోపాల్, విష్ణుదాస్ గోపాల్‌రావులో పాటు సబితా విజయ కుమారి, పి జ్ఞానప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్‌స్కీం కోసం కృషి

- ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి

జగిత్యాల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రవేశపెట్టనున్న హెల్త్ స్కీమును ప్రయివేటు ఉపాధ్యాయులకు వర్తింపజేసేందుకు అవసరమైన కృషిని చేస్తానని పీఆర్‌టీయూ టీఎస్ ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుడు పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణానికి వచ్చిన ఆయన విద్యానగర్‌లోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు పీఆర్‌టీయూ ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీమ్ రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే అమలు చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హామీనిచ్చారని తెలిపారు. పట్టణానికి వచ్చిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని పలువురు పీఆర్‌టీయూ ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు బోయినిపల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి చాలా అమర్ నాథ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుజగిరి జమున, శశికళ, జయప్రద తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురిలో పూజలు

ధర్మపురి : ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని టీచర్స్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి దంపతులు శనివారం సందర్శించారు. స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ, ముఖ్య అర్చకులు నంబి నరసింహమూర్తి ఆయనను ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్ ఆయనకు స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ టీచర్స్ సమస్యల గురించి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినట్లు తెలిపారు. త్వరలోనే టీచర్స్ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఆయన వెంట ఆలయ అభిషేక్ పౌరోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, ఎంఈవో సీతాలక్ష్మి, పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు బోయిన్‌పెల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి, గజభీంకార్ గోవర్ధన్, దొహెగాం గణేష్ పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

తిరుపతికి ప్రతిరోజూ రైలు నడపండి

- కేంద్ర రైల్వే మంత్రికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ

కరీంనగర్ అర్బన్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ నుంచి తిరుపతికి రైలు (12762) (ఆది, గురువారం), తిరుపతి నుంచి కరీంనగర్‌కు (12761)(బుధ, శనివారం) రైలు ప్రస్తుతం వారానికి రెండు సార్లు మాత్రమే నడుస్తుందని దీనిని ప్రతి రోజు నడిచేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాసినట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రైలును తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతి వెళ్లడానికి సులభతరంగా ఉంటుందని యూపీఏ ప్రభుత్వంలో ప్రారంభించామని తెలిపారు. దీనిపై బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి 10 సంవత్సరాలుగా రైల్వే శాఖ మంత్రిగా మీకు, స్థానిక ఎంపీ బండి సంజయ్‌కి విజ్ఞప్తి చేస్తున్నానని లేఖలో పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ నుంచి తిరుపతికి వెళ్లే ప్రయాణికులకు అనుకూలంగా కరీంనగర్ నుంచి నిత్యం రైలు నడిపించాలని కోరారు.

అంజన్న సన్నిధిలో భక్తుల రద్దీ



అంజన్నను దర్శించుకుంటున్న భక్తులు

మల్యాల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. వేకువజాము నుంచే భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో అభిషేక పూజలు చేశారు. అనంతరం బేతాళుడు, శ్రీరాముని ఆలయంలో పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు. కాగ శనివారం యూట్యూబర్ సదన్న కుటుంబ సమేతంగా అంజనేయస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు ఆలయంలో జరిగే పవిత్రోత్సవాలకు ఆదివారం సాయంత్రం అంకురార్పణ జరుగనున్నట్లు ఆలయ అధికారులు, అర్చకులు తెలిపారు. ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు

ధర్మపురిలో బ్రహ్మోత్సవాలకు మంత్రులకు ఆహ్వానం

ధర్మపురి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ధర్మపురిలో సోమవారం నుంచి ఈ నెల 22 వరకు జరిగే లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లను ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ శనివారం ఆహ్వానించారు. హైదరాబాద్‌లో ఇద్దరు మంత్రులను ఆయన వేర్వేరుగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం వారిద్దరికీ స్వామి శేష వస్త్రంతో సత్కరించారు. మంత్రులు ఉత్సవాలకు హాజరవుతామని హామీ ఇచ్చినట్లు ఆలయ ఈవో తెలిపారు. వారి వెంట ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ వావిలాల తిరుపతి, వినయ్, సిబ్బంది పాల్గొన్నారు.



రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌లకు ఆహ్వాన పత్రిక అందిస్తున్న ధర్మపురి ఆలయ ఈవో శ్రీనివాస్, సిబ్బంది

వంతెన పూర్తి చేయాలని యువకుల నిరసన

ఇల్లంతకుంట, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అనంతారం గ్రామ సమీపంలోని బిక్కవాగు వంతెనపై శనివారం యువకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యువజన నాయకుడు అక్కెం నాగరాజు మాట్లాడుతూ 2017లో ప్రారంభించిన వంతెన ఇంతవరకు పూర్తికాలేదన్నారు. అసంపూర్తిగా ఉన్న వంతెన వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన దారి కావడం నిత్యం వందలాది వాహనాలు వెళ్తున్నందున ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. వంతెనపై యువకుల నిరసనతో వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ యువకులకు నచ్చజెప్పడంతో శాంతించి నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, రాజు, చింటు, భాస్కర్, అంజి, విన్ను, కిరణ్, హరి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో ముగ్గురికి విశిష్ట పురస్కారాలు ప్రదానం



పురస్కారాలు అందుకున్న మహిళలు

కరీంనగర్ కల్చరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కరీంనగర్ ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శనివారం ముగ్గురు మహిళలకు విశిష్ట పురస్కారాలు ప్రదానం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ఆత్మకూరుకు చెందిన రచయిత్రి తంగెళ్ల శ్రీదేవీరెడ్డి, నల్గొండకు చెందిన నృత్య కళాకారిణి, నాగదుర్గ నృత్యాలయ వ్యవస్థాపకురాలు గుత్తా నాగదుర్గ, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం బొడిగేపల్లికి చెందిన జానపద గాయని గొట్టె కనకవ్వకు ఆర్‌డీవో కుందారపు మహేశ్వర్ తదితరులు పురస్కారాలు అందించారు. కఫిసో అధ్యక్షుడు డాక్టర్ పొన్నం రవిచంద్ర అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కార్యదర్శి లక్ష్మీగౌతమ్, ఫెస్టివల్ కో ఆర్డినేటర్ ముపెల్లి ఫణిత, సుష్మారెడ్డి, యాగండ్ల అనిల్‌కుమార్, మాడిశెట్టి గోపాల్, కోల రామచంద్రారెడ్డి, శంకరయ్య, సదాశ్రీ, గాజోజు నాగభూషణం, పీఎస్ రవీంద్ర, సురేశ్, అశోక్‌రావు, చంద్రమౌళి, చక్రధర్‌రావు, రమేశ్, ప్రసాద్, సంపత్, కృపాదానం, జీఎస్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బీమా.. జీవితానికి ధీమా

● పేదల కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలు

రాయికల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): దేశంలోని పేదలకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా పలు బీమా ప్రయోజన పథకాలు ప్రవేశపెట్టింది. పథకాలు ప్రచార లోపంతో పేదల దరికి చేరడం లేదు. కనీస బీమా సౌకర్యంతో పాటు వృద్ధాప్యంలో ఎవరిపైనా ఆధారపడకుండా పింఛన్ వచ్చేలా పలు పథకాలు ప్రవేశపెట్టింది. ప్రతి బ్యాంక్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రారంభించారు. ఖాతాదారులకు అవగాహన లేకపోవడం, ప్రచార లోపంతో వాటిని పొందలేకపోతున్నారు.

● జన్‌ధన్ యోజన

ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన పథకం ద్వారా దేశంలోని ప్రతి వ్యక్తి జీరో ఖాతా పొందాలి. డబ్బు జమ చేయకుండానే ఈ ఖాతా తీయవచ్చు. ఖాతాదారునికి రూపే డెబిట్ కార్డుతో పాటు లావాదేవీలకు అనుగుణంగా రూ.5 వేల ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం ఉంటుంది.

● ప్రధాన మంత్రి జీవన బీమా యోజన

ప్రధాన మంత్రి జీవన బీమా యోజన పథకంలో భాగంగా ఖాతాదారులు యేటా రూ.330 ప్రీమియంగా చెల్లిస్తే సహజ మరణానికి రూ.2 లక్షల వరకు



బీమా వర్తిస్తుంది. పాలసీదారుడు ప్రమాదవశాత్తు మృతి చెందినా, గాయపడినా బీమా వర్తిస్తుంది. ఖాతాదారుడు చేరిన నాటి నుంచి యేటా వారి ఖాతా నుంచి ప్రీమియం మినహాయించుకుంటారు. 18 ఏళ్ల నుంచి 50 ఏళ్ల వయస్సు ఖాతాదారులు ఇందులో చేరవచ్చు. ఉమ్మడి జిల్లాలో సుమారు 15,42,047 వరకు అర్హులు ఉండగా, ఇప్పటివరకు కేవలం 5,28,113 మంది మాత్రమే ఈ పథకంలో చేరారు.

● జీవన జ్యోతి సురక్షా బీమా యోజన

యేటా రూ.12 ప్రీమియంతో జీవనజ్యోతి సురక్షా బీమా యోజన అందుబాటులో ఉంది. 18 ఏళ్ల నుంచి 70 ఏళ్ల వృద్ధులు సైతం ఈ పథకం ద్వారా బీమా చేసుకోవచ్చు. ఈ పథకం ద్వారా రూ.2 లక్షల ప్రమాద బీమా లభిస్తుంది. ఉమ్మడి జిల్లాలో ఇప్పటివరకు 5,13,595 ప్రీమియందారులు ఉన్నారు.

● అటల్ పింఛన్ యోజన

కార్మికులకు, ప్రైవేట్, ఇతర ఉద్యోగాలు చేసేవారికి వృద్ధాప్యంలో ప్రయోజనకరంగా పింఛన్ వచ్చే పథకం 18 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వరకు ప్రతి ఏడాది వారి వయస్సును బట్టి రూ.2 నుంచి రూ.105 వరకు విడతలవారీగా ప్రీమియం చెల్లించాలి. జిల్లాలో ఇప్పటివరకు 9 వేల మంది ఇందులో చేరారు. ఈ పింఛన్ పథకంలో ప్రీమియందారుడు మృతి చెందితే చెల్లించిన ప్రీమియం వడ్డీతో సహా కుటుంబ సభ్యులకు అందజేస్తారు.

ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు

నరేష్, యూనియన్ బ్యాంక్ మేనేజర్, రాయికల్



అన్ని బ్యాంకుల్లో ఖాతాదారులు కేంద్ర ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకుంటే ఈ పథకం వెంటనే అమలులోకి వస్తుంది. ఈ పథకాలకు చివరి తేదీ లేదు. పథకాలపై ఖాతాదారులందరికీ అవగాహన కల్పిస్తున్నాం.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం


మహిళా ఎస్సైకి బహుమతి అందజేస్తున్న ఎస్పీ అశోక్ కుమార్



మెట్‌పల్లిలో మహిళలను సన్మానిస్తున్న జడ్జి నాగేశ్వర్‌రావు



ధర్మపురిలో కేక్ కట్ చేస్తున్న మహిళా కాంగ్రెస్ నాయకులు

జగిత్యాల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా శనివారం మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా విద్యాధికారి రాము, హార్ట్‌ఫుల్‌నెస్ జగిత్యాల కేంద్ర శ్రీరామచంద్ర మిషన్ నిర్వాహకులు మంచాల కృష్ణలు అన్నారు. శనివారం హార్ట్‌ఫుల్‌నెస్ జగిత్యాల కేంద్ర శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కేజీబీవీ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. పలువురు మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. బ్రైటర్ మైండ్స్ ట్రేనింగ్ కిట్స్‌ను పంపిణీ చేశారు.

●**జగిత్యాల క్రైం:** మహిళా సాధికారికతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీస్ అధికారులకు బహుమతులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డీఎస్పీలు రఘు చందర్, రాములు, మహిళా ఎస్సైలు గీత, సుప్రియ, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ఆరీఫ్‌అలీఖాన్ ఉన్నారు.

●**జగిత్యాల అర్బన్:** పట్టణంలో పలు కేంద్రాల్లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకు జగిత్యాల ఐఎంఏ భవనంలో గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పద్మిని, ఐఎంఏ అధ్యక్షులు గూడూరు హేమంత్, శ్రీలత, కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోటగిరి సుధీర్ కుమార్, డాక్టర్ వొడ్నాల రజిత, డాక్టర్ నాగరత్న, డాక్టర్ మోర మోరాజ, డాక్టర్ సుదక్షిణా దేవి, డాక్టర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

●తెలంగాణ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీఆర్‌టీయూ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు వి.జమునా రాణి, శశికళ, మోతె జయప్రద తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ అధ్యక్షుడు ఆనంద రావు, అమర్‌నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

●పట్టణంలోని సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో విశిష్ట మహిళలకు జిల్లా సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో మహిళా సంఘాల నేతలు కస్తూరి శ్రీమంజరి, గంధం జలజ, భైరి రాధ, సుమలత, విజయలక్ష్మి, శారద, నాగమణి, రాణికి సన్మానం చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ తహసీల్దార్ హన్మంతరెడ్డి, వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

●జగిత్యాల పట్టణంలోని సాంఘీక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ భూమేష్, షీ టీమ్ కానిస్టేబుల్ సౌజన్య, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, చైల్డ్ లైన్ టీమ్ రజిత, సఖి కో ఆర్డినేటర్ లావణ్య పాల్గొన్నారు.

●జగిత్యాల పట్టణంలోని కిట్టీ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

●చదువే లక్ష్యంగా యువత ముందుకు సాగాలని జిల్లా బీసీ సంక్షేమాధికారి గెండేటి సునీత అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో తేజస్ ఫౌండేషన్ ఆర్గనైజర్ ఏ శ్రీనివాస్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

●మహిళలే కుటుంబానికి ఆలంబన అని అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకలలో ఆమె మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు ముదుండాలన్నారు. మున్సిపల్ కమీషనర్ చిరంజీవి అదనపు కలెక్టర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎంసి రజిత పాల్గొన్నారు.

●**కోరుట్ల:** పట్టణంలోని వివిధ వార్డులతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో మహిళలను సత్కరించారు. పట్టణంలోని మున్సిపల్ మాజీ చైర్మెన్ అన్నం లావణ్య-అనిల్ మహిళ వైద్యులను మమత ఆసుపత్రి నిర్వహకులు సన్మానించారు. పట్టణంలోని సి. ప్రభాకర్ భవనంలో మహిళ కాంగ్రెస్ నాయకురాలు మచ్చ కవిత ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఆర్‌టీసీ డిపో అవరణలో మహిళ కండక్టర్ల్, సిబ్బందిని సన్మానించి అభినందించారు. కోర్టు అవరణలో బార్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో మహిళ న్యాయవాదులను సన్మానించారు.

●**మెట్‌పల్లిటౌన్:** మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కాలేజ్‌లో, కోర్టు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వర్‌రావు, జూనియర్ కోర్టు జడ్జి అరుణ్ కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళ న్యాయవాదులను, సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో బార్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, న్యాయవాదులు కోటగిరి వెంకటస్వామి, తెడ్డు సురక్ష, గడ్డం శంకర్‌రెడ్డి, కరస్పాండెంట్ బి.వి. మహర్షి పాల్గొన్నారు.

●**ఇబ్రహీంపట్నం:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. గోధుర్‌లోని మాస్టర్ కాన్వెంట్ స్కూల్‌లో నిర్వహించిన వేడుకలు పలువురిని ఆకట్టుకున్నాయి.

●**మెట్‌పల్లి రూరల్:** మండలంలోని ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. శనివారం మండలంలోని వెల్లుల్ల, ఆత్మనగర్, వేంపేట గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో పారిశుధ్య మహిళా కార్మికులు, అధికారులను సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శులు నారాయణ, అశోక్‌గౌడ్, నిజాముద్దీన్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

●**ధర్మపురి:** ఇంటికి దీపమైన ఇల్లాలు వెలుగుతోనే కుటుంబం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి మహిళలకు పంపిణీ చేశారు. అతిథులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విప్, ధర్మపురి ఎమ్మెల్యే సతీమణి కాంతాకుమారి, ధర్మపురి ఏఎంసీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, వెలగటూర్ ఏఎంసీ చైర్‌పర్సన్ గుండాటి గోపిక పాల్గొన్నారు.

●ధర్మపురి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్స్ మహిళా ఉద్యోగులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ బాలె గంగాధర్ పాల్గొన్నారు.

●**మల్యాల:** మల్యాలలో మహిళ పారిశుద్య కార్మికులకు, వ్యవసాయ కూలీలకు మండల వైద్యాధికారి మౌనిక, మాజీ వార్డు సభ్యురాలు గాండ్ల జ్యోతి టోపీలు, చేతి రుమాల్లు అందజేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొక్కుల శాంత, అంగన్‌వాడీ టీచర్ స్వప్న పాల్గొన్నారు

●**రాయికల్:** రాయికల్ మండల కేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో సుష్మా, మాజీ జడ్పీటీసీ జాదవ్ అశ్విని, ఏపీవో దివ్య, పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి, డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి, యజ్ఞశ్రీ, అనిత, ప్రిన్సిపాల్ రాజేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

●పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్‌లు లలిత, విద్యాన్వేష్ పాల్గొన్నారు.

●మహిళా సాధికారతే సమాజాభివృద్ధికి పునాది అని బీజేపీ జగిత్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఏఎన్ఎంలు విజయలక్ష్మి, భాగ్య లక్ష్మి, జుబేదా ఫాతిమా, సరిత, ఆశా వర్కర్లు విజయలక్ష్మి, వసంతలను, మెప్మా ఆర్పీలను ఘనంగా సన్మానించారు.

●ప్రగతి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలె జయశ్రీశేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్ పాల్గొన్నారు.

●**కథలాపూర్:** మండలంలోని పలు గ్రామాల్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాధర పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గడ్డం భూమారెడ్డి, డైరెక్టర్ దివాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

●**మల్లాపూర్:** మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో మహిళా దినోత్సవం జరిపారు. మల్లాపూర్‌లో బీజేపీ నాయకులు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి స్వీట్లను పంపిణీ చేశారు.


కోరుట్లలో ఆర్టీసీ మహిళా సిబ్బందిని సన్మానిస్తున్న అధికారులు


కేక్ కట్ చేస్తున్న రాయికల్ ఎంపీవో


మల్యాలలో కేకు కట్ చేస్తున్న వైద్యాధికారి

వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

-కోరుట్ల ఇన్‌చార్జి కమిషనర్ రామకృష్ణ

కోరుట్ల, మార్చి8 (ఆంధ్రజ్యోతి): వందశాతం ఇంటి పన్ను వసూలు చేయాలని కోరుట్ల ఎంపీడీవో, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ రామకృష్ణ అన్నారు. పట్టణ ప్రజలు సహకారం అందించాలని ఆయన అన్నారు. పట్టణంలోని వివిధ వార్డులలో మున్సిపల్ సిబ్బందితో కలిసి ఇంటి పన్ను చెల్లింపుపై అవగాహన కల్పించారు. ఇంటి పన్ను చెల్లింపుతో జరిగే అభివృద్ధిని వివరిస్తూ వంద శాతం ఇంటి పన్ను చెల్లించడానికి సహకారం అందించాలని కోరారు.

ప్రభుత్వ నిర్వహిస్తున్న ఎల్‌ఆర్‌ఎస్ సద్వినియోగం చేసుకోని దుకాణాల ట్రేడ్ లైసెన్స్ రుసుం చెల్లించి లైసెన్స్‌ను పోందాలని తెలిపారు. అదే విధంగా పట్టణంలోని ఓ రెస్టారెంట్‌ను తనిఖీ చేసి కుల్లిన వంద పదార్థాలను స్వాదీనం చేసుకోని రూ. 10,000 జరిమాన విధించారు. ఆయా కార్యక్రమాలలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆశోక్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

'రాజీ మార్గమే రాజమార్గం'


మాట్లాడుతున్న ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి శ్యాంప్రసాద్

ధర్మపురి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): రాజీ మార్గమే రాజమార్గమని ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి శ్యాంప్రసాద్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని 222 కేసులు పరిష్కారం అయ్యాయని జూనియర్ సివిల్ జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి, ధర్మపురి, బుగ్గారం, వెలగటూర్ ఎస్‌లు ఉదయ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, ఉమాసాగర్, ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షులు రౌతు రాజేష్, గౌరవ అధ్యక్షులు గడ్డం భాస్కర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రామడుగు రాజేష్, ట్రెజరీ జాజాల రమేష్, న్యాయవాదులు ఇమ్మడి శ్రీనివాస్, సుంకే రాజు, కలమడుగు కీర్తి, పుల్లూరి సాయిశ్రీ, రమ్య, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో లోక్ అదాలత్

మెట్‌పల్లిటౌన్, మార్చి 8(ఆంధ్రజ్యోతి): రాజీమార్గమే రాజమార్గమని మెట్‌పల్లి సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వార పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

లోక్ అదాలత్‌తో కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నటువంటి కేసులు పరిష్కారం అయ్యా యని అన్నారు. లోక్ అదాలత్‌లో 143 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులుగాను రూ.81,500 ఫైన్, 10 నేరము ఒప్పుకున్న కేసులు రూ.78,700 ఫైన్ విధించినట్లు తెలిపారు. 79 సివిల్, క్రిమినల్ కేసులు, పిఎల్‌సి 3, మొత్తం 235 కేసులు పరిష్కరం అయ్యాయయని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జీ అరుణ్ కుమార్, బార్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, న్యాయవాదులు వేణుగోపాల్, వెంకటస్వామి, శంకర్‌రెడ్డి, రాజమహమ్మత్, వెంకట నర్సయ్య, రాంభూపాల్, సుధాకర్, రాజేందర్, శ్రీనివాస్, శ్రావంతి, శ్రీలేఖ, కావ్య తదితరులు పాల్గొన్నారు.

మట్టి కుప్పలు పోశారని ఫిర్యాదు

మల్యాల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మల్యాల మండలంలోని నూకపల్లి శ్మశానవాటికకు వెళ్లే దారిలో అడ్డంగా మట్టి కుప్పలు పోశారంటూ గ్రామస్థులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి దారితో పాటు సమీపంలోని భూమి ఆక్రమించుకున్నాడని, ఆ భూమిని గత 50ఏళ్లుగా దసరా శమీ పూజలకు గ్రామస్థులు వాడుకుంటున్నారని వివరించారు. ఈ విషయాన్ని అడిగితే తమను బెదిరించాడంటూ గ్రామానికి చెందిన చెవులమద్ది శ్రీనివాస్, గ్రామస్థులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తగు చర్యలు తీసుకోవాలని ఎస్సై నరేశ్‌ను కోరారు.

'అంబేద్కర్‌ను అవమానించిన వారిని శిక్షించాలి'

జగిత్యాల అర్బన్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన దుండగులను వెంటనే రిమాండ్ చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు కోటేష్ డిమాండ్ చేశారు. విగ్రహంపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేసినప్పటికీ ఇప్పటికీ రిమాండ్ చేయక పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని, లేదంటే రాష్ట్ర స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు శ్యాంబాబ, రాము పాల్గొన్నారు.

●మల్లాపూర్: నగునూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేయడాన్ని నిరసిస్తూ మల్లాపూర్ ప్రధాన కూడలి వద్ద శనివారం అంబేద్కర్ సంఘం, పార్టీల నాయకులు నిరసన తెలిపారు. రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బబ్బూరి రాజేందర్, అంబేద్కర్ సంఘం పట్టణాధ్యక్షుడు పూలెరి రాము, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

●కొడిమ్యాల: సారంగాపూర్ మండలం నగునూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండను వేసి దుండగులను శిక్షించాలని శనివారం మండల మాదిగ జేఏసీ, ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి చెప్పుల దండ వేసిన సంఘటనను నిరసిస్తూ కొడిమ్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ వగ్రహానికి నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాదిగ జేఏసీ చైర్మన్ పర్తపెల్లి ప్రసాద్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నరేష్, నాయకులు నర్సయ్య, శ్రీనివాస్, మహేష్, స్వామి, రవీందర్, లక్ష్మన్, ఆనందం, ప్రభుదాస్, రమేష్, దేవయ్య, గంగయ్య, శంకర్ పాల్గొన్నారు.

వైభవంగా గోవిందమాంబ బ్రహ్మంగారి కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కొడిమ్యాల, మార్చి 8(ఆంధ్రజ్యోతి) : మండలంలోని పూడూర్ గ్రామ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం గోవిందమాంబ బ్రహ్మంగారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నుండి బ్రహ్మేంద్రస్వామి వారి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా ఆలయానికి మంగళ వాయిద్యాలతో మహిళలు, భక్తులు తీసుకవచ్చారు. అనంతరం జగిత్యాల సమీపంలోని అనంతారం పండితులు పురుషోత్తమాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో 14వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణంలో పూడూర్ సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్‌రెడ్డి సుమారు 600 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పూడూర్ సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్‌రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు రాంరెడ్డి, రామస్వామి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, సభ్యులు, గ్రామ ప్రముఖులు అయిలయ్య, సతీష్ పాల్గొన్నారు.

'లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ వేదిక మార్చొద్దు'


ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మపురి, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ వేదికను మార్చు చేయరాదని, యథా స్థానంలో ఉంచాలని కోరుతూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ డీసీఎం ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కు శనివారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ధర్మపురి కోసం మాజీ సీఎం కేసీఆర్ కొనుగోలు చేసిన స్థలంలో కళ్యాణోత్సవం నిర్వహిస్తు న్నట్లు తెలిసిందని అన్నారు. ఇలాంటి పవిత్రమైన కార్యక్రమాన్ని నిర్వహించే స్థలంలో నాలుగు అడుగులు తవ్వితే మట్టి వెలువడుతుందని ఆయన పేర్కొన్నారు. చెత్త చెదారానికి డంపుగా ఉపయోగించే స్థలంలో నిర్వహించాలని నిర్ణయించడం బాధాకరంగా ఉందని అన్నారు. అనేక రకాల చెత్తా చెదారాలతో నిండి ఉన్న డంపు యార్డులో డైపర్లు, సానిటరీ ప్యాడ్స్, పశువుల కళేబరాలు, ఎముకలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతిష్ఠాత్మకంగా భగవంతుని కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా స్థలం యొక్క మంచి, చెడులను విచారించాల్సిందిగా కోరారు. దీని వల్ల భక్తులు, పట్టణ ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఆలోచనను పునరాలోచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ దృష్టికి కూడా తీసుక వెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కూడా ఆలోచన చేసి స్థానిక ప్రజల అభిప్రాయం మేరకు, భక్తుల మనోభావాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఏఎంసీ మాజీ చైర్మన్ అయ్యోరు రాజేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఆకుల రాజేష్, మాజీ అధ్యక్షులు స్తంభంకాడి మహేష్, మాజీ కౌన్సిలర్లు బండారి అశోక్, అయ్యోరు వేణుగోపాల్, సయ్యద్ యూనస్, గుర్రాల సుధాకర్, నాయకులు, సంగి శేఖర్, అనంతుల లక్ష్మణ్, చుక్క రవి, బండారి రంజిత్, చీపిరిశెట్టి రాజన్న, కాశెట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి

మెట్‌పల్లి రూరల్, మార్చి, 8 (ఆంధ్రజ్యోతి) : పసుపు పంటకు మద్ధతు ధర కల్పిస్తూ బోనస్ అందజేయాలని రైతుల కోసం ఈనెల 11న మెట్‌పల్లి పట్టణంలో చేపట్టనున్న రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని రైతు వేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని బండలింగాపూర్, మేడిపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించి మహాధర్నాలో అధిక సంఖ్యలో రైతులు తరలిరావలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం కింద మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు పసుపుకు కనీసం రూ.15వేలు మద్ధతు ధర కల్పిస్తూ బోనస్ అందజేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరంలో రూ. 16 వేల నుంచి 18వేల వరకు మద్ధతు ధర పలికిందని, కానీ ఈ సంవత్సరం రూ. 8వేల నుంచి 11వేల ధర పలుకుతుందన్నారు.

ప్రస్తుతం సగం ధర రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నరని రైతు వేదిక రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద నిర్వహించే మహా ధర్నాకు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో రైతులు తరలిరావలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు నల్ల మరేష్, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, పీసు రాజేందర్‌రెడ్డి, యాళ్ల తిరుపతిరెడ్డి, రైతు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వీడ్కోలు హంగామా

కథలాపూర్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బొమ్మెన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పదవ తరగతి విద్యార్థులకు ఫెయిర్‌వెల్ పార్టీ హంగామా జరిగింది. గడిచిన పది సంవత్సరాలు చదువుకున్న పాఠశాల నుంచి వెళ్ళిపోతుండడంతో విద్యార్థులు ఒకరి నొకరు తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. విద్యార్థులు వివిధ పాటలపై ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు సాధించి పెట్టాలని ఉపాధ్యాయులు సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులు గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ ఎంలు మధుకర్, రవి, ఉపాధ్యాయులు సవిత, రాజేశ్, వెంకటేశ్, సాయిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఊపందుకున్న ఉపాధిహామీ పనులు


గౌరాపూర్‌లో పనులు చేస్తున్న కూలీలు

కొడిమ్యాల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో 15 రోజులుగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు ఊపందుకున్నాయి. పనులు ప్రారంభించిన 15 రోజుల క్రితం 300మంది కూలీలతో ప్రారంభమైన పనుల్లో నేటికి 1400 మంది కూలీలు పనుల్లో భాగస్వాములయ్యారు. మండలంలోని పెద్ద గ్రామ పంచాయతీలకు 150 మంది, చిన్న గ్రామ పంచాయతీలకు 100మంది కూలీలు హాజరు కావాలన్న నిబంధనలతో అధికారులు కూలీలను చైతన్యం చేస్తున్నారు. నిత్యం ఉపాధి హామీ పనుల్లో పాల్గొనె కూలీలు నీటి సంరక్షణ, భూమి అభివృద్ధి పనులను చేస్తున్నారు. పనులు చేసె ప్రాంతాల్లో కూలీలకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఎండ ఎక్కువగా ప్రాంతాలో నీడ, నీటి వసతి, ప్రథమ చికిత్స కోసం ప్రాథమిక వైద్యం కిట్టులను అందుబాటులో ఉంచుకోవాలని కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు, మేట్లకు సంబందిత అధికారులు ఆదేశాలను జారీ చేశారు. కొడిమ్యాల ఎంపీడీవో ఇ. స్వరూప, ఏపీవో సతీష్ మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను రోజు వారీగా పర్యవేక్షిస్తున్నారు.

బీసీలు సంబరాలు జరుపుకోవాలి

మల్లాపూర్, మార్చి, 8 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య ఉద్యోగాలలో కూడా 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని మంత్రి వర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడాన్ని పట్ల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా జనరల్ కార్యదర్శి బోయిని హన్మండ్లు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం

మల్యాల, మార్చి 8(ఆంధ్రజ్యోతి): సారంగపూర్ మండలంలో అంబేద్కర్ విగ్రహంకు చెప్పుల దండ వేయడాన్ని నిరసిస్తూ మల్యాల, తాటిపల్లిలోని అంబేద్కర్ విగ్రహంకు అంబెద్కర్ సంఘం, ఎమ్మార్పీఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నలువాల సంజీవ్, బెజ్జంకి చిన్నదుర్గయ్య, తొడేటి బాబు, గుడిసె రవి, మ్యాక లక్ష్మన్, శనిగారపు తిరుపతి, మునుగురి అజయ్, మిర్తి శ్రీను, హరినాథ్ పాల్గొన్నారు

●రాయికల్: రాయికల్ పట్టణంలోని కోరుట్ల క్రాసింగ్ రోడ్డు వద్ద గల అంబేద్కర్ కాంస్య విగ్రహానికి శనివారం క్షీరాభిషేకం చేశారు. సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెంగలి గంగాధర్, ఆకు రాజేందర్, బైరి రాజేందర్, బూరం నర్సయ్య, ముక్కెర శ్రీనివాస్, జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

మెట్‌పల్లి రూరల్, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని చౌలమద్ది గ్రామంలో మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో నేతృత్వంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి పూర్తిగా అంతం చేయడానికి బాధితులు సకాలంలో చికిత్స తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.